# అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

- బీఆర్ఎస్ నాయకులు
- ఇంటింటా ఎన్నికల ప్రచారం

మామడ, నవంబర్ 4 : గ్రామాల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసిగెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి అల్లోల దేవేందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించారు. పనిచేసే పార్టీకి ప్రజలు అండగా ఉండాలని,కారు గుర్తుకు ఓటు వేసి ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సర్పంచ్ హన్మగౌడ్, వైస్ ఎంపీపీ లింగారెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కాలగిరి గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాకాల చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు మేకం అశోక్, అలీం, పాషా, రాజన్న, జమీల్, ఫనీ ఉన్నారు.



సారంగాపూర్ : బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకుడు సందీప్

### బీఆర్ఎస్ మ్యానిఫెస్టో.. పేదలకు భరోసా

సారంగాపూర్, నవంబర్ 4 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేద, మధ్యతరగతి ప్రజలకు భరోసా అని రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ నల్లా వెంకట్‌రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చించోలి(మా), వంజర్ గ్రామాల్లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే కేసీఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గెలిపించాలని కోరారు. అనంతరం వంజర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు సందీప్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మురళీధర్‌రెడ్డి సందీప్‌కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో సర్పంచ్ లస్మయ్య, మాజీ అడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి అల్లుడు ప్రవీణ్‌రెడ్డి, నాయకులు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### రూ. 400కే సిలెండర్

సోన్, నవంబర్ 4 : రాబోయే రోజుల్లో అర్హులైన కుటుంబాలకు రూ. 400కే సిలెండర్ బీఆర్ఎస్ అందిస్తుందని బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్ పేర్కొన్నారు. శనివారం సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన మ్యాని ఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కోరారు. మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి రానున్న రోజుల్లో నిర్మల్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం సోన్‌లోని పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు ఆనంద్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, జడ్పీ టీసీ జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వినోద్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ మండలం అనంతపేట్ గ్రామంలోని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి ఐకేరెడ్డిని గెలిపించుకుందామని పేర్కొన్నారు. నాయకులు రాజేశ్వర్, కోట లింగన్న, అంబకంటి ముత్తన్న, రాజేశ్వర్, నారాయణలు పాల్గొన్నారు.



మామడ : ప్రచారం నిర్వహిస్తున్న మండల ఇన్‌చార్జి అల్లోల దేవేందర్‌రెడ్డి, నాయకులు



సోన్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్

## గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి



ఎంపికైన క్రీడాకారులు

నిర్మల్ అర్బన్, నవంబర్ 4 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా పరీక్షల విభాగం అధిపతి, మంజులాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ సిద్ధ పద్మ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 14 వాలీబాల్ జిల్లా ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల దేహదారుఢ్యంతో పాటు చురుకుదనం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమణారావు, పేటా ప్రధాన కార్యదర్శి భోజన్న, పీఈటీలు శ్రీనివాస్, అంబాజీ, లక్ష్మణ్, జమున, సుజాత, మంగ్లారపు వెన్నెల, శారద, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

## రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌కు ఎంపిక

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 4 : నిర్మల్‌లోని జీవీఎన్ఆర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థులు ఎంపికయ్యారు. మానవజాతి ప్రయోజనం కోసం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అనే అంశంపై జరిగిన పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 15 పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన బృందాన్ని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి కే వినోద్ కుమార్, న్యాయ నిర్ణేతలుగా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ నారాయణ వర్మ, సైన్స్ సమన్వయకర్త బచ్చు శ్రీనివాస్, రఫీక్, పాటే మా ప్రాణం డైరెక్టర్ నాగరాజు, ప్రిన్సిపాల్ మణికుమారి, ప్రభుత్వ పరీక్షల ఏసీజీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీకి పరామర్శ

నిర్మల్ అర్బన్, నవంబర్ 4 : సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని శనివారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కాసేపు ఆయనతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### మద్యం బాటిళ్ల పట్టివేత

నిర్మల్ అర్బన్, నవంబర్ 4 : జిల్లా కేంద్రంలోని ద్యాగవాడ కాలనీలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. శనివారం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ధర్మన్న అనే వ్యక్తి ఇంట్లో దాడులు చేపట్టారు. దీంతో 62 లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.7 వేల వరకు ఉంటుందని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### విద్యార్థిని ఆత్మహత్య

సారంగాపూర్, నవంబర్ 4 : మండలంలోని పొట్యా గ్రామానికి చెందిన అలుగొండ వైష్ణవి (17) అనే ఇంటర్ విద్యార్థిని శనివారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైష్ణవి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఆమె మూడేళ్లుగా తలనొప్పితో బాధపడుతున్నది. దీనికితోడు కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో సరైన చికిత్స అంద లేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి వైష్ణవి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వైష్ణవి తండ్రి అలుగొండ దత్తన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు.

### సమావేశం వాయిదా

భీంపూర్, నవంబర్ 4 : భీంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సమావేశానికి సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సమావేశం తిరిగి నిర్వహించేది తెలుపుతామన్నారు.

### బాలల హక్కులపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 4: బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ యశోద అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అనుకుంటలోని మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయంలో మహిళా సాధికారత టీం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణవేణి, కోటేశ్వర్, నిఖిలేశ్వర్, ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.

### గర్భిణులకు అవగాహన

ఇచ్చోడ, నవంబర్ 4 : మండలంలోని దుబారపేట్ గ్రామన్ని యూపీఐ సేషన్ సందర్శనలో భాగంగా శనివారం పీహెచ్‌సీ సిబ్బంది సందర్శించారు. గర్భిణులు, బాలింతలు, పీఎన్‌సీ నవజాత శిశువులకు చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న సురేశ్

నిర్మల్ టౌన్, నవంబర్ 4 : దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోదీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో కార్మికులు బుద్ధి చెప్పాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి సురేశ్ పేర్కొన్నారు. శనివారం నిర్మల్‌లో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్మికులకు ఉపాధి లేకుండా కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. అందుకే కార్మికులందరూ కూడా బీజేపీని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టి, అదిక్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దాడి : ఐదుగురిపై కేసు

దస్తురాబాద్, నవంబర్ 4 : మండలంలోని దేవునిగూడెం గ్రామ శివారులో శనివారం పేకాట స్థావరంపై ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడిలో రూ 3041లు స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పేకాడడం నేరమని, పేకాటలో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడిలో సిబ్బంది లక్ష్మణ్, శ్రావణ్ కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన ఉండాలి

బోథ్, నవంబర్ 4 : ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, బోథ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బీ హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని ధన్నూర్ (కే) గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల చట్టం, మోటర్ వెహికల్ చట్టం, బాల్య వివాహాలు, విద్యాహక్కు, ఉచిత న్యాయ సేవా చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ చంద్రమౌళి, కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాదులు ఆడెపు హరీశ్, కుమ్మరి విజయ్‌కుమార్, సర్పంచ్ శిరీష్, స్రవంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.